నవతెలంగాణ
మెదక్
1
శుక్రవారం | 07 జూన్ 2024 | www.navatelangana.com

మానవ జీవితంపై గ్రహాల ప్రభావం

దత్తగిరి ఆశ్రమంలో మంత్రి పూజలు



నవతెలంగాణ - ఝరాసంగం

గ్రహాల ప్రభావం మానవ జీవితంపై చూపెడతాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మండల పరిధిలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో గురువారం భక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆశ్రమ అర్చకులు వేదామంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయనచే ఆశ్రమ అర్చకులు శనేశ్వరునికి తైలం, నువ్వులు, నల్లవస్త్రాలతో పూజలు చేయించారు. అనంతరం ఆశ్రమంలోని నవగ్రహాలకు, పంచావక్షాలకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా మాజీ మంత్రి గీతారెడ్డి ఆశ్రమంలో పూజలు చేశారు. వారికి ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూత గిరి మహారాజ్ శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి. పద్మజ రాణి, డి ఆర్ డి ఓ జ్యోతి. నిమ్జ్ ప్రత్యేక అధికారి, నాగలక్ష్మి, స్థానిక ఎంపీడీవో సుధాకర్, ఏపీవో రాజ్ కుమార్ తదితరులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్, కాంగ్రెస్ నాయకులు తన్వీర్, ఉదయ్ శంకర్ పాటిల్, శంకర్ పాటిల్, నరేష్ కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి వాగులో శవమై తేలాడు



నవతెలంగాణ-మునిపల్లి

గత నాలుగు రోజుల క్రితం వాక్సన్ యూనివర్సిటీలోకి పనికి వెళ్లిన వ్యక్తి దోసడ సంగమేశ్వర్ అదృశ్యమై శవమై తేలాడు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ వాక్సన్ యూనివర్సిటీలో గత ఆదివారం పని నిమిత్తం వెళ్లిన వ్యక్తి ఆచూకీ లేకుండా అదృశ్యమయ్యాడు. గురువారం సదాశివపేట మండల పరిధిలోని అరూర్ గ్రామ శివారులో గల గంగకత్వ వాగులో శవమై కనిపించాడు. సంగమేశ్వర్ భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తూ ఒక శవాన్ని కనుగొన్నామని ఆ శవాన్ని సంగమేశ్వర్ కుటుంబీకులకు చూపించగా వారు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సబ్సిడీ గొర్రెలకు మంగళం



- ఎన్నికల ముందే ఆగిన రెండో విడత పంపిణీ
- సగం మంది లబ్ధిదారులకు దక్కని సబ్సిడీ జీవాలు
- డీడీలు వాపస్ చేసేందుకు సిద్ధం
- గొర్రెలందని సగం మంది లబ్ధిదారులు
- నగదు రూపాన పథకం అమలు చేయాలనే డిమాండ్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

చేతి వృత్తుల్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఆయా వృత్తుల వారికి గత ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల్ని అమలు చేశారు. రాష్ట్రంలో గొర్లపెంపకందార్లుగా ఉన్న గొల్ల కురుమలకు సబ్సిడీపై గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినందున సంక్షేమ పథకాలు కూడా మారాయి. గత ప్రభుత్వం అమలు చేసిన కొన్ని పథకాలకు మంగళం పాడుతున్నట్లు తెలుస్తోంది. అందులో సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం కూడా ఉన్నట్లు సమాచారం. రెండో విడత మిగిలిపోయిన లబ్దిదారులకు సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేసేందుకు సిద్ధమైన వేళ అసెంబ్లీ ఎన్నికలొచ్చాయి. దీంతో లబ్దిదారులు చెల్లించిన వాటా ధనం డీడీలు ప్రభుత్వం వద్దనే మిగిలిపోయాయి. ఇటు డీడీ సొమ్ము చేతికందక అటు గొర్రెల్నీ ఇవ్వకపోవడంతో గొల్లకురుమలు ఆందోళనలో ఉన్నారు. అయితే పథకాన్ని ముందుకు తీసుకుపోయే ఉద్దేశం సీఎం రేవంత్‌రెడ్డికి లేనందున్నే కొందరు అధికారులు లబ్దిదారులకు డీడీ సొమ్మును తిరిగి చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. సబ్సిడీ గొర్రెల పథకాన్ని నగదు రూపంలో అమలు చేయాలని గొర్రెలపెంపకం దార్లు డిమాండ్ చేస్తున్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రంలో మాంసం ఉత్పత్తుల్ని పెంచడం ద్వారా గొర్రెల పెంపకందారులైన గొల్లకురుమల ఆధాయాన్ని పెంచేందుకు సబ్సిడీ గొర్రెల పథకానికి శ్రీకారం చుట్టింది. 2017లో పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలో ఉన్న గొర్రెలపెంపకందార్ల సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేసేందుకు బడ్జెట్ కేటాయించింది. మొదటి విడతలో యూనిట్ విలువ రూ.125000 ఉండేది. లబ్ధిదారుడు 25 శాతం వాటా ధనం చెల్లిస్తే ప్రభుత్వం 75 శాతం సబ్సిడీ ఇచ్చింది. రెండో దశలో యూనిట్ విలువను రూ.175000 చేసింది. రాష్ట్రంలో ఉన్న గొల్లకురుమలందరికీ గొర్రెల పథకాన్ని వర్తింప చేసిన ప్రభుత్వం సొసైటీలోని మొత్తం సభ్యుల్లో మొదటి దశకు సగం మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసింది. మిగతా సగం మంది లబ్ధిధారులకు రెండో విడతలో పంపిణీ చేయాలని చూసింది. 21 గొర్రెల్ని లబ్ధిదారునికి పక్క రాష్ట్రాలైన తమిళనాడు, ఏపీలోని ప్రాంతాల నుంచి తెచ్చి పంపిణీ చేశారు. గొర్రెలకు ఇన్సూరెన్స్, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరించింది. రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి పెంచేందుకు సబ్సిడీ గొర్రెల పథకం దోహపడిందనే వాదన ఉంది. పెంపకందార్ల పేరిట అక్రమాలకు పాల్పడిన పరిస్థితి కూడా ఉంది.

అందని రెండో విడత గొర్రెలు

సబ్సిడీ జీవాల కోసం రాష్ట్రంలో 80 వేల మంది లబ్ధిదారులు వాటాధనంగా డీడీ రూపంలో చెల్లించారు. వీరందరికీ గొర్రెల్ని పంపిణీ చేసేందుకు పశుసంవర్ధకశాఖ సిద్ధమైన వేళ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. దీంతో గొర్రెల పంపిణీ పథకానికి బ్రేక్ పడింది. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ రెండో విడతలో కొందరికి గొర్రెలు ఇస్తున్న సమయంలోనే కోడ్ రావడంతో ఆగిపోయింది. సంగారెడ్డి జిల్లాలో 522 సొసైటీలుండగా వీటిల్లో 31170 మంది సభ్యులున్నారు. వీరిలో మొదటి విడతలో 19203 మందికి గొర్రెల్ని పంపిణీ చేశారు. రెండో విడతలో 11967 మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉండగా డీడీలు చెల్లించాలని అధికారులు కోరారు. దీంతో 5207 మంది వాటా ధనం చెల్లించారు. మిగతా వాళ్లుచెల్లించే లోపే ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయారు. మెదక్ జిల్లాలో మొదటి విడతలో 12998 మందికి సబ్సిడీ గొర్రెల్ని రూ.127.3 కోట్ల వ్యయంతో పంపిణీ చేశారు. రెండో విడతలోనూ 7184 మందికి పంపిణీ చేయాల్సి ఉండగా నిలిచిపోయింది. సిద్దిపేట జిల్లాల్లోనూ 32 వేల మంది పెంపకందార్లు ఉండగా 17 వేల మందికి పంపిణీ చేశారు. మిగతా వాళ్లు ఎదురు చూస్తున్నారు.

డీడీ సొమ్ము వాపస్

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు సంబంధించిన సంక్షేమ పథకాలకే ప్రాధాన్యత ఇస్తుంది. ఇదే క్రమంలో గత ప్రభుత్వం అమలు చేసిన ఉచిత చేప పిల్లలు, సబ్సిడీ గొర్రెల పథకాల్ని ముందుకు తీసుకెళ్లేందుకు సుముఖంగా లేనట్లు చెబుతున్నారు. గొర్రెల పథకంలో అనేక అక్రమాలు జరిగాయనే పిర్యాదులున్న నేపథ్యంలో అదే పథకాన్ని యదావిధంగా అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా లేరని అధికారులు చెబుతున్నారు. అయితే సబ్సిడీ గొర్రెల కోసం డీడీలు చెల్లించిన లబ్ధిదారుల నుంచి వ్యతిరేకత రాకముందే వారు చెల్లించిన డీడీ సొమ్మును తిరిగి చెల్లించేలా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఆయా జిల్లాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు లబ్దిదారుల ఖాతాల్లో వాటా ధనాన్ని చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం ప్రత్యేకంగా దరఖాస్తు రూపొందించారు. లబ్దిదారుల నుంచి దరఖాస్తు తీసుకుని డీడీ డబ్బును ఖాతాలో వేస్తున్నట్లు చెబుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే పశుసంవర్ధక శాఖ ఉంది. ప్రత్యేకంగా మంత్రిని నియమించలేదు. బీసీ వర్గాల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాల్ని రూపొందించి అమలు చేయాలని బావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల పథకం కంటే మెరుగైన పథకాన్ని తీసుకువచ్చే అవకాశముందిన కాంగ్రెస్‌కు చెందిన గొల్లకురుమ నాయకులు చెబుతున్నారు.

సబ్సిడీ గొర్రెల పథకాన్ని అమలు చేయాలి

జయరాజ్, సీపీఐఎం జిల్లా కార్యదర్శి

వృత్తిదారుల్ని ఆదుకునేందుకు సబ్సిడీ గొర్రెల పథకాన్ని అమలు చేయాలి. గత ప్రభుత్వం పథకం అమల్లో పారదర్శకత లోపించడం వల్ల కొన్ని లోపాలు జరిగాయి. వాటిని సరి చేసి పథకాన్ని అమలు చేయాలి. పథకాన్ని రద్దు చేయడం సరైంది కాదు. గొర్రెలు కావాల్సిన లబ్ధిధారులు ఇప్పటికే ప్రభుత్వానికి డీడీలు చెల్లించారు. వారందరికీ వెంటనే జీవాల్ని పంపిణీ చేయాలి. లేదంటే పథకాన్ని నగదు రూపంలో అమలు చేయాలి.

ప్రభుత్వ ఆదేశాలను బట్టి నిర్ణయం

వసంతకుమారి, పశుసంవర్ధక శాఖ అధికారి

జిల్లాలో 31 వేల మంది గొర్రెల పెంపకందార్లు ఉన్నారు. వీరందరికీ సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేసేందుకు ఎంపిక చేయబడింది. ఇందులో 19203 మందికి గొర్రెల పంపిణీ జరిగింది. మిగతా వాళ్లు డీడీలు చెల్లించారు. ఎన్నికలు రావడం వల్ల పథకం ఆగింది. సబ్సిడీ గొర్రెల పథకం రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం బట్టి ఉంటుంది. రెండో విడతలో డీడీల చెల్లించిన లబ్దిదారుల వివరాల్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం ఆదేశాల మేరకు పథకం అమలు ఉంటుంది.

ప్రైవేటు పాఠశాలల్లో విద్య దోపిడిని అరికట్టాలి

ప్రైవేటు పాఠశాలల్లో విద్య హక్కు చట్టాన్ని అమలు పరచాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం

నవ తెలంగాణ-నర్సాపూర్



ప్రైవేట్ పాఠశాలల్లో విద్య దోపిడిని అరికట్టాలని సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ కళాశాలలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ మల్లేశం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలో విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలలోని పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను బోధించాలని ఆయన కోరారు. కానీ ఇది మాత్రం ఎక్కడ అమలు కావడం లేదని ఆయన మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించి విచ్చలవిడిగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక ప్రభుత్వ పాఠశాల్లో కనీస వసతులు లేవన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కే నరసమ్మ, కదారి నాగరాజు, డి మల్లేశం, సంతోష్, వాసు, నాయకులు దాసు, శేఖర్, రాములు,. శంకరయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలతో కాలువ మరమ్మత్తులు

ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్



నవతెలంగాణ-మనోహరాబాద్

గత కొన్ని సంవత్సరాలుగా కాలువతో ఇబ్బందులు పడుతున్న మనోహరాబాద్ గ్రామ ప్రజలకు ఎట్టకేలకు కోర్టు ఆదేశాలతో ఇబ్బందులు తొలగిపోయాయి. ఇరిగేషన్ అధికారులు దగ్గరుండి మారీ కాలువ మరమ్మత్తు పనులను చేపట్టారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు కట్టు కాలువ గత కొద్ది సంవత్సరాలుగా ఆదరణకు నోచుకోకపోవడంతో అది కూలిపోయి నీరు వెల్లలేని పరిస్థితి నెలకొంది. దాంతో గత సంవత్సరం కురిసిన వర్షానికి ఎల్లమ్మ చెరువు నుంచి రామాయిపల్లి పెద్ద చెరువుకు వెల్లె నీరు మొత్తం రోడ్డుపైనే నిలిచిపోయింది. దాంతో రోడ్డు పూర్తిగా జామ్ అయి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దాంతో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు రోడ్డు డివైడర్‌ను కూల్చి అప్పటి వరకు నీరు వెళ్లే విధంగా తాత్కాలికంగా పనులను చేశారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు కట్టు కాలువ మరమ్మత్తు చేయాలని చూడడంతో రైతులు కోర్టుకు వెళ్లారు. దాంతో ఎల్లమ్మ చెరువు నుంచి రామాయిపల్లి పెద్ద చెరువు వరకు నీరు వెళ్లే విధంగా ఇరిగేషన్ నమూనా మాదిరిగా కట్టుకాలువను తీయాలని నీటిని ఎవరు ఆపకూడదంటూ ఆదేశాలు జారీచేయడంతో గురువారం ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టు కాలువ మరమ్మత్తులు దగ్గరుండి చేయించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రాజు, రైతులు పాల్గొన్నారు.

పోరాడి ఓడిన నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ-జోగిపేట

మెదక్ లోక్సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన నీలం మధు ముదిరాజ్ ఎంతో పోరాడారని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పోలిట్ బ్యూరో సభ్యులు బానిస నారాయణ ముదిరాజ్ అన్నారు. గురువారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ముదిరాజు కులస్తుడైన నీలం మధుకు టికెట్ ఇవ్వడం యావత్ ముదిరాజ్ సమాజానికి ఎంతో గర్వకారణమన్నారు. చివరి వరకు పోరాడి ఓడిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఆయన అన్నారు. భవిష్యత్తులో నీలం మధు ఉన్నత స్థానానికి చేరుకోవడం ఖాయమన్నారు.

పిడుగుపాటుకు ముగ్గురు మృతి

హవేలిఘనపూర్‌లో ఇద్దరు, కోహీర్‌లో ఒకరు





నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఉరుములు మెరుపులతో గాలులు రావడంతో పిడుగు పడి ఇద్దరు మృత్యువాత పడిన ఘటన మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం శమ్ను పూర్ గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన శెట్టిపోయిన సిద్దయ్య (50), ఉడంగుల నందు (22) బుధవారం సాయంత్రం గుడిసె కప్పడానికి పబ్బు కోసం అడవిలోకి వెళ్లగా ఈదురు గాలులు, వర్షం రావడంతో అదే ప్రాంతంలో చెట్టు ఉన్న బండ వద్దకు వెళ్లి నిలుచున్నారు. ఉరుములు మెరుపులతో పిడుగు వారిపై పడడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారి వెంట వేరే వ్యక్తులు లేకపోవడం అడవి ప్రాంతం కావడంతో పిడుగు పడి మృతి చెందిన విషయాన్ని ఎవరు గుర్తించలేదు. రాత్రికి ఇంటికి రాకపోవడంతో రెండు కుటుంబాలకు చెందిన వారు పలు ప్రాంతాలలో గాలించగా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీస్ స్టేషన్‌లో సైతం ఫిర్యాదు చేశారు. అడవి ప్రాంతంలో ఇద్దరి కోసం గాలిస్తుండగా మల్లన్న గుట్ట దుర్గమ్మ గుడి వద్ద ప్రాంతంలో ఇరువురు ప్రాణాలు కోల్పోయినట్టు గుర్తించారు. దీంతో కుటుంబీకులు బోరున విలపించారు. పిడుగు పడిన ప్రాంతంలో పెద్ద బండరాయి పగిలి ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు గ్రామంలో ఒకే సారి ఇద్దరు పిడుగు పడి మృతి చెందడంతో విషాదఛాయలు నెలకొన్నాయి.



నవతెలంగాణ-కోహీర్

మండల పరిధిలోని పీచరాగడి గ్రామ వ్యవసాయ పొలంలో కర్ణాటకలోని శివరాపురం గ్రామానికి చెందిన బిల్లిపురం గోపాల్ పిడుగు పడి మృతి చెందాడు. గ్రామానికి కూలి పనికి వచ్చి పని చేస్తుండగా, సాయంత్రం పిడుగు పడి గోపాల్ మృతి చెందాడు.

ప్లాట్ కబ్జాకు యత్నించిన నిందితుల రిమాండ్

వివరాలను వెల్లడించిన జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు

నవ తెలంగాణ - పటాన్ చెరు

ప్లాట్ ను కబ్జా చేసి ఆక్రమించుకోవాలని ప్లాట్ యజమాని, కుటుంబ సభ్యులపై దాడి చేసి హత్య యత్నానికి ప్రయత్నించిన ముఠా సభ్యులను పటాన్ చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశంలో ఎరుకలి పోచమ్మ కు చెందిన 200 గజాల ప్లాట్ ను నర్సాపూర్ కు చెందిన తిమ్మారెడ్డి విభూషణ్ రెడ్డి, రాళ్లకత్వ గ్రామానికి చెందిన రొయ్యపల్లి గోపాల్ ఇద్దరూ కలిసి ఆ ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో నాగధర లక్ష్మణ్ వద్ద నుండి కొనుగోలు చేసి జాయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రస్తుతం ప్లాట్ పొజిషన్ లో ఉన్న పోచమ్మను, ఆమె కొడుకును హత్య చేసి ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో హైదరాబాద్ కు చెందిన రౌడీషీటర్ కరణ్ సింగ్ అనే వ్యక్తితో కిరాయి మాట్లాడి గత నెల 31న కరణ్ సింగ్, ప్రతాప్ సింగ్, ఇం కొంతమంది కిరాయి రౌడీలతో కలిసి తిమ్మారెడ్డిగారి విభూషణ్ రెడ్డి, రొయ్యపల్లి గోపాల్ లు అట్టి ప్లాటు వద్దకు వచ్చి దాడి చేసి హత్యకు ప్రయత్నించారు. వారి నుంచి తప్పించుకుని పోచమ్మ ఆమె కుటుంబీకులు పారిపోగా ప్లాట్ లోని బోర్ మోటార్ కేసింగ్ పైప్ ను విరగొట్టి, బోర్ మోటార్ లోకి రాళ్ళు, సెంట్రింగ్ పైప్ లు వేసి బోర్ వెల్ ను డ్యామేజి చేశారన్నారు. ఎరుకలి పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పటాన్ చెరు పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. వీరిపై నర్సాపూర్, అల్వాల్ పోలీస్ స్టేషన్లలోను కేసులు ఉన్నట్లు ఏఎస్పీ సంజీవరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీఎంను కలిసిన ఎంపీ సురేష్ షెట్కార్

నవతెలంగాణ జోగిపేట : సీఎం రేవంత్ రెడ్డిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని సీఎం నివాసంలోకి వెళ్లి పుష్పగుచ్చం అందించారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంతో కృషి చేశారని సీఎం అభినందించినట్లు తెలిసింది.



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

గురువారం సీఎం రేవంత్‌రెడ్డిని జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ షేట్కార్, అతని కుటుంబసభ్యులు నగేష్ షేట్కార్, సంగీత జిత్తు షేట్కార్, స్వేహ రాకేష్ షేట్కార్, గిరిజ షేట్కార్, కె శ్రీనివాస్, సాగర్ షేట్కార్, శివాని షేట్కార్, తన్వి షేట్కార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను నియంత్రించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ - పటాన్ చెరు

ప్రైవేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను నియంత్రించాలని,విద్యహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అడ్డు అదుపు లేకుండా జలగల పీడిస్తూ వసూళ్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం పూర్తి చేసిన పదో తరగతి విద్యార్థుల దగ్గర నుండి స్టడీస్ సర్టిఫికెట్ టిసి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని అన్నారు. విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని.మండల విద్యాశాఖ అధికారులు అనుమతులు లేకుండా పాఠశాలలు నడుపుతు ఎల్ కేజీ చదివే విద్యార్థులకే 20వేల పైన ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దండుకుంటున్న అధికారులు పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. స్కూల్ అడ్మిషన్లు చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రవేట్ పాఠశాలలో ధన దాహానికి పేద మధ్య తరగతి కుటుంబాలు నలిగిపోతున్నారని అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్యను అందించాలని, పాఠశాలలో యూనిఫామ్ నోట్ బుక్స్ అమ్మకాలను నిషేధించాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు,విజయ్,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

జీలుగు విత్తనాల కోసం రైతుల పడిగాపులు

నవతెలంగాణ-రాయపోల్ : జూన్ మాసం వచ్చిందంటేనే ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుంది. రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమై విత్తనాలు విత్తనం కోసం సన్నద్ధం చేసుకుంటారు. వాటికనుకూలంగా వర్షాలు కూడా కురవడంతో రైతులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా వరి పంట వేసే రైతులు నాటు వేసే కంటే ముందే జీలుగా పచ్చిరొట్టె విత్తనాలను పొలాలలో విత్తుకొని భూమి సారవంతంగా చేసుకుంటారు. కానీ ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ సరిపడా జీలుగా, పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో లేక రైతులు పడిగాపులుకాస్తున్నారు. రైతులు జీలుగా విత్తనాల కోసం ఫర్టిలైజర్ దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. వర్షాలు కురవడంతో జీలుగు విత్తనాలను తమ పొలాల్లో చల్లి జీలుగులు పెరిగిన అనంతరం పొలంలోనే దున్ని ఎరువుగా తయారు చేసుకుంటారు. కానీ ఈ సంవత్సరం జీలుగు విత్తనాలు కొద్ది మోతాదులో మాత్రమే రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంకు రావడం జరిగింది. వందలాది మంది రైతులు జీలుగు విత్తనాల కోసం ఎదురుచూస్తుండగా కొంతమందికి రావడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. అటువంటి జీలుగు విత్తనాలు ఆలస్యంగా రావడమే కాకుండా తక్కువ మోతాదులో రావడం గమనార్హం. ప్రభుత్వం వెంటనే సరిపడా జీలుగు విత్తనాలు సరఫరా చేసి రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



రఘునందన్ రావుకు ఘన సత్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన రఘునందన్ రావు ఢిల్లీకి బయలుదేరుతున్న సందర్భంగా శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో సంగారెడ్డి బిజెపి నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ నా విజయం మెదక్ ప్రజలకు అంకితం అని నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన మెదక్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని, అందుబాటులో ఉండి సేవలు చేస్తానని అన్నారు. ఢిల్లీలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ప్రతి మండలం, ప్రతి అసెంబ్లీ తిరుగుతానని మెదక్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర నిధులతో అభివద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, బిజెపి నాయకులు సారా కష్ణ, తోట చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్ నాయకుడు రమేష్, రవిశంకర్, శ్రీశైలం యాదవ్, కరాటే కష్ణ, సాయి, అంబదాస్, సత్యనారాయణ గౌడ్, విక్రమ్ శంకర్, వెంకటేష్, గొల్లగూడెం రాములు తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో రోడ్డు గుంతలు పూడ్చి ప్రమాదాలను నివారించండి

- బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారంలో రోడ్డు గుంతలు పూడ్చి ప్రమాదాలను నివారించాలనిబ బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.గురువారం ఆయన మాట్లాడుతూ బొల్లారం లోని పలు ప్రధాన రహదారులు,కాలనీలలో రోడ్ల గుంతలు మయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే గుంతలు పూడ్చాలని ఆయన కోరారు.పన్నుల రూపేణా కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని కనీసం రోడ్డు పై గుంతలు పూడ్చకుండా మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై గుంతలు పూడ్చడం లేదన్నారు.కమిషనర్ ఉదయం పూట మున్సిపల్ లో ఒక సారి తిరిగి చూస్తే ఇక్కడ రోడ్లు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం అవుతుందని, ఏసీ కారు లో తిరిగే మీకు ఎలా తెలుస్తుందని ఆయన అన్నారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిచో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

మంగంపేట పాఠశాలలో చోరీ



నవతెలంగాణ- జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని మంగంపేట, శివనగర్ లో గల ప్రభుత్వ పాఠశాలల్లో చోరీ జరిగినట్లు ఆయా గ్రామాల వారు తెలిపారు. మంగంపేట పాఠశాలలో గల సంపు నుంచి మోటారు చోరీకి గురైందని, అలాగే శివనగర్ పాఠశాలలో ఫ్యాన్లు ఎత్తుకెళ్లారని స్థానికులు చెప్పారు. పాఠశాలకు వేసవి సెలవులను ఆసరాగా చేసుకుని ఈ చోరీలు జరిగి ఉండవచ్చని స్థానికులు వాపోయారు. కాగా బడిబాట కార్యక్రమానికి హాజరైన సంబంధిత పాఠశాల బందాలు పాఠశాలలో చోరీ జరిగిన విషయం స్థానిక గ్రామస్తుల దష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది.

ఎంపీని కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కారును గురువారం హైదరాబాదులో ఆయన నివాసంలో కలిశారు. ఆయన వెంట డిసిసి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు

18న సదరం శిబిరం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 18న 3వ మంగళవారం సదరం శిబిరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్స్ కోసం ఈనెల 11న మంగళవారం మీ సేవ ద్వారా స్లాట్స్ బుక్ చేసుకొని హాజరు కాగలరని తెలిపారు. సదరం శిబిరమునకు హాజరుకు స్లాట్ బుకింగ్ రసీదు తప్పనిసరి అని అన్నారు.ఏ రకమైన దివ్యంగత్వం అయితే ఉంటుందో దానికి సంబందించిన స్లాట్ మాత్రమె నమోదు చేసుకోవాలన్నారు.ఆధార్ కార్డు, పాస్ ఫోటో సంబందిత మెడికల్ రిపోర్ట్స్ తప్పనిసరి అని అన్నారు.

మానవత్వం చాటిన జోగిపేట ఆటో డ్రైవర్లు



నవతెలంగాణ-జోగిపేట

మతిస్థిమితం లేని వ్యక్తినీ చేరదీసి అతడికి కటింగ్ చేయించి, స్నానం చేయించి కొత్త బట్టలను ఆటో యూనియన్ నాయకులు చేశారు. గురువారం పట్టణంలో మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతున్న వ్యక్తిని చేరదీసి అతడిని శుభ్రంగా తయారు చేశారు. జోగిపేట క్లాక్ టవర్ వద్ద గల దుర్గ భవాని ఆటో డ్రైవర్లు శంకర్, మైబు, యూసుఫ్ తదితరులు మానవతాన్ని చాటుకున్నారు.

శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.25 వేల విరాళం



నవతెలంగాణ -జోగిపేట

అందోల్ శ్రీ రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధికి అందోల్ జోగిపేట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు రూ.25 వేల విరాళం అందించారు. గురువారం స్థానిక దేవాలయంలో ఆలయ పూజారి శాంనాథ్ శర్మ, కమిటీ సభ్యులు రామకష్ణ, మల్లేశం లకు అందజేశారు. ఆలయ అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జోగిపేటలో బడిబాట



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం పట్టణంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయా వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బడిబాట కార్యక్రమం ఉద్దేశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. బడి బయట ఉండే పిల్లలను వెంటనే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంజానాయక్, రమేష్, మౌలానా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో బడిబాట ర్యాలీ



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో స్థానిక ఎం పి డి ఓ కార్యాలయం నుంచి వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి బడిబాట కార్యక్రమాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చేపట్టారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రోజువారీగా పాఠశాల స్థాయిలో ఆయా గ్రామాల వారిగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయులు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా బడిబాట ప్రతిజ్ఞ కార్యక్రమాలను వారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మదుల, ప్రాథమిక పాఠశాల జిన్నారం ఉపాధ్యాయులు ప్రవీణ్, కిరణ్ శ్రీధర్ రావు ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్ శైలజ సీఆర్పీలు జంగయ్య, శ్రీను బందం తదితరులు పాల్గొన్నారు.

గౌతపూర్ స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్లో జోగిపేట కేకే టీం విజయం

నవతెలంగాణ-జోగిపేట

గౌతాపూర్ గ్రామంలో జరిగిన స్టేట్ లెవెల్ క్రికెట్ పోటీలలో జోగిపేటకు చెందిన కేకే టీం మొదటి స్థానంలో నిలిచింది. మొదటి నుంచి కేకే టీం సభ్యులు తమ సత్తాను చాటి ఫైనల్ వరకు చేరుకున్నారు. ఫైనల్లో గౌతాపూర్ క్రికెట్ టీం తో పోటీపడి వారిపై విజయం సాధించి కప్పును గెలుచుకున్నారు. ఇందులో కేకే టీం కెప్టెన్ మోహన్, వైస్ కెప్టెన్ శ్రీశైలం లను అభినందించారు.

వన దుర్గ మాతకు నేతల పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక అభిషేకం, విశేష అలంకరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్ని నరసింహులు ఆధ్వర్యంలో సామూహిక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీలు పుట్టి భాస్కర్, అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, నీలం సత్యనారాయణ, పుట్టి అశోక్, రాఘవేందర్ రెడ్డి. విష్ణుమూర్తి చారి, కాశ నాగభూషణం, రాజేందర్ రెడ్డి, బ్రహ్మేందర్ గౌడ్, బుక్క భిక్షపతి. టెంట్ హౌస్ శ్రీనివాస్, మంద రమేష్, పుట్టి వెంకటేష్, మేస్త్రి అంజనేయులు, జంగంపేట రవి పంతులు జిన్నారం గ్రామస్తులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు

- జూలై 23,24 తేదీల్లోనారాయణ ఖేడ్‌లో జిల్లా 3వ మహాసభలు
- ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణ ఖేడ్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం అంబేద్కర్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21శాతం మంది వికలాంగులు ఉన్నారని, గణాంకలు మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సామాజిక ఘనంకాల విభాగం విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని, 8శాతం మంది బహుళ వైకాల్యం కలిగి ఉన్నారని అన్నారు.76శాతం మంది గ్రామీణ ప్రాంతంలో,24శాతం మంది పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వయేతార సౌకర్యాలు వికలాంగులకు అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే పెన్షన్స్ కేవలం 5.75లక్షల మందికే వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గిస్తూ స్టేట్ సభర్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలని అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. అధికారులు వారి వైఖరి మార్చుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని అన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. మానసిక, అంటీజం, హేమోఫిలియా, సికిల్ సెల్ కండరాల క్షినత వంటి వైఖల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కవి, రచయిత, బధిరుల ఆశాజ్యోతి హెలెన్ కెల్లర్ 144వ జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాపితంగా జరుపుతున్నామని అన్నారు. జూన్ 27న రాష్ట్ర స్థాయి వికలాంగుల సాంస్కృతిక ఉత్సవాలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. జులై 23,24తేదీల్లో నారాయణ ఖేడ్ పట్టణంలో సంగారెడ్డి 3వ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షులు యం బస్వారాజు పాటిల్, నారాయణ ఖేడ్ డివిజన్ అధ్యక్షులు బుక్క ఇస్మాయిల్ తెలిపారు.జిల్లా వ్యాపితంగా 500 మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని అన్నారు. మహాసభల్లో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు నల్లవల్లి రమేష్,సతీష్ ఎన్పిఆర్డి డివిజన్ నాయకులు ప్రకాష్ రావు, శంకర్ నాయక్, తుకారాం, సురేష్, రాములు, అనిత, లక్ష్మయ్య, సామెల్, సంతోష్, మాణిక్యం,వీరయ్య నాగన్నమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నిర్ణయం సుస్పష్టం

- మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

సార్వత్రిక ఎన్నికల్లో బొల్లారం ప్రజలు సుస్పష్టంగా తమ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా తెలియజేయడంపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి 682 ఓట్ల ఆదిత్యాన్ని అందించి మద్దతుగా నిలిచారన్నారు. మున్సిపల్ ఓటర్లలో మార్పును స్వాగతించారు. ఓటర్లకు మద్యం, డబ్బులతో మభ్య పెట్టేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ పార్టీని రెండో స్థానానికే పరిమితం చేశారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ వార్డులో కూడా వైయస్సార్ కాలనీ ఓటర్లు తమ తీర్పును కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఇవ్వడం విశేషం అన్నారు. ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని, మార్పును కోరుకుంటున్నారన్నారు. ఇకనైనా స్వార్థపూరిత రాజకీయాలు మానుకోవాలని లేనియెడల రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి అండగా నిలిచి ఓట్లు వేసిన ఓటర్లకు కౌన్సిలర్ చంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రఘునందన్ రావు విజయానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు

- బీజేపీ మండల అధ్యక్షుడు పలువు గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల కేంద్రంలోని మండల శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు గెలు పొందిన సందర్భంగా బుధవారం మండల పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రఘునందన్ గెలుపు కొరకై సహకరించిన గుమ్మడిదల మండలంలోని ఆయా గ్రామాలలోని భాజపా సీనియర్ నాయకులకు, జిల్లా నాయకులకు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలకు, బూత్ అధ్యక్షులకు, ఆయా గ్రామాల యువతకు, మహిళలకు కార్యకర్తలకు ప్రత్యేకంగా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కావలి ఐలేష్, భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిగారి రాంరెడ్డి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి ఉదయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి,యాదగిరి, మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, తాళ్ల నరసింహ, డాక్టర్ లక్ష్మీనారాయణ, వీరన్న గూడెం రాజు పాల్గొన్నారు.

నర్సింలుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- సిఐటీయు డిమాండ్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

డబ్బులు తీసుకొని.. పనిచేయకుండా ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్న లేబర్ ఆఫీస్ అటెండర్ నర్సింలుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేబర్ ఆఫీస్ అధికారి యాదగిరి సీఐటీయూ సిఐటి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సతీష్ నల్లవల్లి రమేష్ లు మాట్లాడుతూ... నారాయణఖేడ్ మండల కేంద్రంలో ఉన్నలేబర్ ఆఫీస్ లో పనిచేస్తున్న నర్సింలు అటెండర్ గా పని చేస్తూ లేబర్ కార్డు కోసం అప్లై చేసిన లేదా లేబర్ కార్డు ఉన్న వారు వారి కుటుంబంలో పెండ్లి కావచ్చు శిశువు జన్మించిన లేబర్ కార్డు పైన ప్రభుత్వం నుండి బెనిఫిట్ పొందే అవకాశం ఉందని, దీనికోసం లేబర్ ఆఫీస్ వెళ్తే డబ్బులు ఇస్తేనే మీ నూతన కార్డు వస్తది అని చెప్పడం కార్డు ఉన్నవాళ్లు బెన్ఫిట్ కోసం అప్లై చేసి లేబర్ ఆఫీస్ కి వెళితే 2000 నుండి 5000 వరకు డబ్బులుఇస్తేనే మీ పని అవుతుందని డిమాండ్ చేసి వసూళ్లకు పాల్పడుతున్నారనీ దీంతో ఈరోజు కొంతమంది బాధ్యులు వచ్చి మొర పెట్టుకోవడం జరిగిందని అన్నారు కావున ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న అటెండర్ నరసింహులు పై చర్యలు తీసుకోవాలన్నారు.



ఆశాలకు ఎగ్జామ్స్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

- ఎన్నికల సందర్భంగా ఆశాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- సిఐటియు డివిజన్ నాయకులు రమేష్, సతీష్



నవతెలంగాణ-కల్హేర్

ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకొని ఆశలకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చి ఆశాలకు ఉన్న ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని నారాయణఖేడ్ డివిజన్ సిఐటియు నాయకులు రమేష్, సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం నాడు నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాజేశ్వర్‌కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఖేడ్ డివిజన్ సిఐటియు నాయకులు నల్లవల్లి రమేష్,సతీష్ లు మాట్లాడుతూ ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని ఆశలకు పని భారం తగ్గించి వారికి శ్రమకు తగిన వేతనం ఇవ్వాలన్నారు. ఇస్తున్న పారితోషకం లో సగం పెన్షన్ పెంచాలన్నారు. డెలివరీ అయిన ఆశ కార్యకర్తలకు ఆరు నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. విద్యా అర్హతలు ఉన్న ఆశలకు ఏఎన్ఎం ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, సిఐటియు నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మెరుగైన విద్యకోసం తల్లితండ్రులు తమ పిల్లలు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చేర్పించాలని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షులు రాహుల్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో జిల్లాకు ఐదవ స్థానం దక్కడం సంతోషమని అన్నారు. ప్రయివేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలే ముద్దని, మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని అన్నారు. ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి సర్కార్ బడుల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన నాణ్యమైన భోజనం ప్రభుత్వం చెబుతున్నదన్నారు. ఫలితాలు వచ్చే పాఠశాలలో పిల్లలను చదివించి భవిష్యత్ మంచి ప్రయోజకులను తయారుచేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.సమాజంలో ఉన్నా ప్రతి ఒక్కరూ బడి బాట కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చింటూ, ప్రేమ్, రఘు, భాను, శ్రీరామ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.


18వ (ఆట) మహా సభలకు గిరిధర్ రెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ-జహీరాబాద్

అమెరికా (అట్లాంటా) లో ప్రతిష్టాత్మకంగా జార్జియా వరల్డ్ కాంగ్రెస్ సెంటర్ లో జూన్ 7,8,9, నుండి తెలుగు సంఘం నిర్వహిస్తున్న 18వ ఆట మహా సభలకు తెలంగాణ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ యస్.గిరిధర్ రెడ్డి ని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఈ సభలకు అమెరికా తెలుగు మహా సభల అధ్యక్షురాలు మధు బొమ్మినేని ఆహ్వానించారు. అమెరికా లోని ఏ టి ఏ కన్వెన్షన్ లో జూన్ 7,8,9 తేదిల్లో జరిగే 18 వ (ఆట)తెలుగు మహా సభల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు తనకు కూడా ఆహ్వానించారని అన్నారు. ఆటో వారు ఆహ్వానించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ జరిగే కళ రూపాలు కార్యక్రమాలతో మన చలనచిత్ర పరిశ్రమలో కూడా మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆట నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బీడీఎల్ టౌన్ షిప్ లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-పటాన్ చెరు

పటాన్ చెరు మండలం బీడీఎల్ భానూర్ గ్రామ పరిధిలోని బీడీఎల్ టౌన్ షిప్ లో గురువారం యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కార్డియో చెకప్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీడీఎల్ భానూర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారుగా 200 మంది మహిళలకు, పురుషులకు బీపీ, షుగర్, ఈసీ, 2డిసిఓ టెస్టులు జరిపి వారికి కావలసిన మందులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీడీఎల్ టీయూసీ- ఐఎన్టీయూసీ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు ఎండి.అహిమదుల్లా కార్యవర్గం, యశోద కార్డియో డాక్టర్స్ బందం, యశోద మార్కెటింగ్ జీఎం రమేష్ పాల్గొన్నారు. ఐఎన్టీయూసీ యూనియన్ తరపున డాక్టర్స్ బందానికి కతజ్ఞతలు తెలిపారు.

రామచంద్రాపురంలో సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ - రామచంద్రాపురం:

రామచంద్రాపురంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పుష్ప నగేష్ అన్నారు. పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ 8వ బ్లాక్లో బస్తీ దర్శన్ కార్యక్రమాన్ని గురువారం అధికారులతో కలిసి కార్పొరేటర్ నిర్వహించారు. పార్కు చుట్టూ చెత్తాచెదారం పడి ఉండడంతో వెంటనే జిహెచ్ఎంసి సిబ్బంది చేత వాడిని తొలగించారు. చెట్ల మొక్కలను నాటించి అక్కడ చెత్తాచెదారం చేరకుండా చూస్తానని అన్నారు. మంచినీటి సరఫరా అప్పుడు రోడ్లమీద నీరు చేరి ఇబ్బందిగా తయారవుతుందని స్థానికులు కార్పొరేటర్ దష్టికి తీసుకువచ్చారు. జలమండలి అధికారులను వెంటనే సమస్య పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి, నయీం, సతీష్, విజయలక్ష్మి ప్రేమ్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం హరిజనవాడ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామంలో డ్రాపౌట్ పిల్లలు ఉండకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, ఉచిత చదువు, మధ్యాహ్న భోజనం, డ్రెస్సులు, పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన విద్య క్వాలిఫైడ్ టీచర్లతో మంచి విద్యను అభ్యసిస్తున్నారని పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకిషన్ అంగన్వాడి టీచర్ పద్మ గ్రామ కార్యదర్శి మమత దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు సంజీవ్ గ్రామ మహిళా సంఘం నాయకురాలు హేమలత, కవిత రాజు కారోబార్ శ్రీనివాస్ మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

టీడీపీ విజయం పట్ల హర్షం

- ప్రజా ఏక్త పార్టీ జాతీయఅధ్యక్షులు బోనాల శ్రీనివాస్

నవతెలంగాణ-చేగుంట



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీ స్థానాల్లో ఘన విజయం సాధించడం పట్ల ప్రజా ఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి గురువారం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. చేగుంట విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగవసారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన రని, ప్రత్యేక అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

- ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



నవతెలంగాణ-టేక్మాల్

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని బొడుమెట్‌పల్లి జిల్లా పరిషత్ ప్రదాన ఉపాధ్యాయురాలు సుజాత అన్నారు. గురువారం జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల బొడ్మట్ పల్లి రెండు పాఠశాల ల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో గురువారం బడిబాట నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలో బడీడు విద్యార్థుల ఇంటింటికి ర్యాలీగా వెళ్లి వారి తల్లిదండ్రులను కలిసి మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించబడుతుందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, ఉచిత నోట్ బుక్స్ అందిస్తారని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, శివశంకర్, సాజిద్ పాషా, పరశురాం, ఇందిర, రాధిక, పంచాయతి సెక్రటరీ మౌనిక, చైర్మన్ యాదమ్మ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ వార్తకు స్పందించిన ఇరిగేషన్ అధికారులు

- కుంట ఎఫ్‌టీఎల్‌లో ఉన్న మట్టిని తొలగించాలి
- ఆదేశాలు జారీ చేసిన ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీకాంత్



నవతెలంగాణ-మనోహరాబాద్

కుంట ఎఫ్‌టీఎల్ భూమిలో అక్రమంగా మట్టిని నింపుతున్న యజమానులు అని 'నవతెలంగాణ పత్రిక'లో వచ్చిన వార్తకు ఇరిగేషన్ అధికారులు స్పందించారు. వెంటనే మట్టిని తొలగించాలని ఆదేశాలిచ్చారు. మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులోగల రొడ్డాయకుంట సమీపంలో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారులు భూములను కొని పక్కనే ఉన్న రొడ్డాయకుంట ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించుకుని అక్రమంగా మట్టిని పోసి కబ్జాకు పాల్పడుతున్నారు. 'నవతెలంగాణ పత్రిక'లో గురువారం వార్తకథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్ కుంట ఎఫ్‌టీఎల్‌ను పరిశీలించారు. వెంటనే అక్రమంగా పోసిన మట్టిని తీసేయాలని ఆదేశించారు. స్థల యజమాని అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న మట్టిని గ్రామస్థులు ఎవరైనా తీసుకెల్లవచ్చని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ రాజు తదితరులు ఉన్నారు.

తల్లిని కోల్పోయిన మిత్రునికి ఆర్థిక సాయం



నవతెలంగాణ -వెల్దుర్తి

మండల కేంద్రంకు చెందిన కిచ్చన్న గారి కుమార్ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో గత మూడు రోజుల క్రితం తల్లి మరణించింది. ఒంటరివాడై రోడ్డున పడ్డ విషయాన్ని 2007-08 సంవత్సరం పదో తరగతి మిత్రులు గురువారం కిచ్చన్న గారి కుమార్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డు రావని మరోసారి నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న వాడే నిజమైన మిత్రుడన్నారు. ఇకమీదట కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పదో తరగతి మిత్రులు శ్రీకాంత్, సంపత్, మహేష్, కృష్ణ నరేష్ తదితరులు ఉన్నారు

నిజాంపేట కాంగ్రెస్‌లో కల్లోలం

- నిజాంపేట కాంగ్రెస్‌లో గ్రూప్ రాజకీయాలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుల అనైక్యత సర్దుకుపోయే తత్వం లేకనే కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని మండలంలోని పలువురు నాయకులు వాపోతున్నారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఐక్యమత్యంగా ఉన్నట్లయితే కాంగ్రెస్ పార్టీకి అధిక ఓట్లు పడేవని ఐకమత్యం లేకపోవడం వలన బిజెపి పార్టీకి ఓట్లు ఎక్కువ పడ్డాయని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలోని గ్రామాలలో బిజెపి పార్టీకి ఓట్లు అధికంగా పడ్డాయని కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు గ్రూప్ రాజకీయాలు బంద్ చేసుకున్నట్లయితేనే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి మనుగడ ఉంటుందంటున్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి ఎప్పుడైతే చేరికలు జరిగాయో అప్పటినుండే వర్గ పోరు మొదలయ్యాయి. మండలంలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాని నాయకులు గాని మండల కేంద్రానికి వచ్చి నాయకులతో మాట్లాడాలంటే జంకుతున్నారు. ఒక గ్రూపు వారి దగ్గరికి వెళ్లి మాట్లాడితే ఇంకొక గ్రూపు వారికి కోపం. అందుకే గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా మండల కేంద్రానికి రావడం కూడా బంద్ చేశారు. నేనంటే నేనే తగ్గేదే లేదు అంటు గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు. అధిష్టానం స్పందించి వీరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోన్నట్లయితే పార్టీ దెబ్బతినే ప్రమాదం ఉందంటున్నారు.

పిడుగుపాటు మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

పిడుగుపాటుతో ఇద్దరు మృతి చెందిన కుటుంబాలను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు. గురువారం మండల పరిధిలోని శమ్నాపూర్ గ్రామంలోని బుధవారం పిడుగు పాటుతో ఇద్దరు సిద్దిరాములు, ఒరగంటి నందులు మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు శవ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పరుశరామ గౌడ్, బొజ్జ పవన్, అక్బర్, శేఖర్, రవీందర్ అశోక్, రిజ్వాన్ పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యను కలిసిన అనిల్ రెడ్డి

నవతెలంగాణ-వర్గల్



ప్రభుత్వ వీప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా గజ్వేల్ యూత్ కాంగ్రెస్ నాయకులు అనిల్ రెడ్డి యాదాద్రి క్షేత్రంలోని వారి నివాసంలో ఐలయ్యను కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. బీర్ల ఐలయ్య ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రభుత్వానికి మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నామన్నారు. వారి వెంట వర్గల్ మండల కాంగ్రెస్ నాయకులు పిట్ల రాజు, నంద కుమార్, గోపాల్ యాదవ్, మహిపాల్ రెడ్డి, నితిన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలి

- పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి
- కూచన్ పల్లి పాఠశాలను సందర్శించిన కలెక్టర్





నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి గ్రామ పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలన్నారు .శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివోలను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, హవేలీ ఘనపూర్ తహసిల్దార్ నారాయణ, ఇంచార్జ్ ఏపీఓ లక్ష్మణ్, పాఠశాల హెచ్ఎం మధుమోహన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీరు గారుతున్న 'హరిత హారం' ఆశయం

నవతెలంగాణ-నార్సింగి

"వృక్షో రక్షతి రక్షితః" అన్నారు పెద్దలు. అంటే చెట్లను మనం రక్షిస్తే చెట్లు పర్యావరణాన్ని (మనల్ని) రక్షిస్తాయి అని అర్థం. వృక్షాలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చి వాతావరణంలోకి మనుష్యులకు ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్‌ను వదులుతాయి. కర్మాగారాల నుంచి వెలువడే వాతావరణ కాలుష్యాన్ని అరికట్టి, వాతావరణ సమతుల్యాన్ని కాపాడి మనుషులను రోగాల బారి నుంచి కాపాడటమే కాకుండా వర్షాలు కురవడంలో ముఖ్య పాత్రను పోషిస్తాయి. ఉష్ణోగ్రత పెరుగుదలను నివారిస్తాయి. ఇలా చెప్పుకుంటూ పోతే చెట్ల వల్ల కలిగే లాభాల పట్టిక చాంతాడంత అవుతుంది. ఈ విషయాన్ని గ్రహించిన అప్పటి పాలకులైన రాజులు పల్లెల్లో, పట్టణాలలో వృక్షాలను పెంచుతూ వచ్చారు. దారులకు ఇరువైపులా పెద్ద పెద్ద వృక్షాలను నాటడం వల్ల బాటసారులకు ఎండ, వాన నుంచి రక్షణ కలిగేది. రాను రాను జనాభా పెరుగుదల వల్ల పట్టణీకరణ పెరగడం, పల్లెలలో పట్టణాలలో నివాసగృహాల సంఖ్య, రహదారుల విస్తరణ, కర్మాగారాలు గణనీయంగా పెరగడంతో స్థలాభావం ఏర్పడి, కొత్తగా చెట్లను నాటడం మాట అటుంచితే, ఉన్న చెట్లను నరికేయడం పరిపాటి అయిపోయింది. చెట్లను కొట్టేయడం వల్ల వాయు కాలుష్యం, వాతావరణంలో మార్పులు ఏర్పడి, వర్షాలు సరిగ్గా కురవక పోవడం లాంటి నష్టాలు మొదలయ్యాయి. ఇది గ్రహించిన విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు ప్రజలకు చెట్లపై ప్రజలలో ప్రజా నాయకులలో చైతన్యం తేవడానికి కృషి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణాలలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా " హరిత హారం" పేరుతో మొక్కలు నాటడానికి ఒక పండగలా జరిపింది. గ్రామాలలో నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి, రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ భూములలో చెట్లను నాటి వాటి పరిరక్షణ భాద్యతలు గ్రామ పంచాయతీలకు అప్పజెప్పారు. వాటి పోషణ కొరకు నీళ్లను ప్రత్యేకంగా ట్రాక్టర్లతో నీటి సరఫరా చేసి, ట్రీ గార్డులను ఏర్పాటు చేసి పంచాయితీ కార్మికులు వాటిని రక్షిస్తూ వచ్చారు కూడా.

నీడనిచ్చే చెట్లను నరికేస్తున్నారు.

హరితహారంలో నార్సింగి మండలానికి రాష్ట్రంలో తొలి స్థానం కూడా వచ్చింది. ఇంత వరకు అంతా బాగానే ఉన్నా ఇక్కడే అసలు కథ మొదలయ్యింది. మండల వ్యాప్తంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు వృక్షాలుగా మారి నీడను ఇస్తూ మేలు చేస్తుంటే, మరో వైపు ఏపుగా పెరిగిన చెట్లు, పై నుంచి వెళుతున్న విద్యుత్ తీగలకు తగులుతున్నాయని, కరెంటు తీగలకు తగలడం వల్ల గాలి వీచినప్పుడు అవి కదిలి తీగలు తెగి, తద్వారా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, అది నివారించడానికి ఎంతో మహత్తర ఆశయంతో నాటిన చెట్లను, వాటి కొమ్మలను, కొన్ని చోట్ల దాదాపు పూర్తి చెట్టును విద్యుత్ శాఖ వారు నరికి వేస్తున్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన మండలంలో వృక్ష సంపద వృధా అవ్వడంతో పాటు ప్రజా ధనం కూడా వృధాగా పోతుంది. ఇందులో తప్పు ఎవరిది? అనాలోచితంగా చెట్లు నాటిన పంచాయితీ శాఖా వారిదా, లేక తీగలకు తగులుతున్నాయి అని నరికి వేస్తున్న విద్యుత్ శాఖ వారిదా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఇప్పటికైనా సంభందిత అధికారులు కళ్ళు తెరవాలని, చెట్లను అనాలోచితంగా విద్యుత్ తీగల కింద కాకుండా సరైన ప్రదేశాలలో సరైన పద్దతులలో నాటాలని, మహత్తర ఆశయంతో చేస్తున్న పనిని సరైన, ప్రణాళిక, అవగాహనతో చేసి ప్రజా ధనం, వృక్ష సంపద వృధా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



పొలంపల్లిలో బడిబాట కార్యక్రమం

- విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ
- ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిర్ణయం ప్రకారం చేగుంట మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధి రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు. అనంతరం పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సిద్ధి రాములు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని, డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య పాఠశాలలో పెంచే విధంగా గ్రామ ప్రజలు తగు శ్రద్ధ వహించాలని కోరారు. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, కార్పొరేట్ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తును పాడు చేయకుండా చూడాలని తెలిపారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, ఇలా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రతి తల్లిదండ్రి వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఉపాధ్యాయులు సుమలత, భాగ్యమ్మ, అంగన్వాడి టీచర్ మమత, ఆశ కార్యకర్త లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు తెరిచేలోపు ఏకరూప దుసులను అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రభుత్వ పాఠశాలలో తెరిచేలోపు ఏకరూప దుస్తుల్ని విద్యార్థులకు సకాలంలో అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించాలని అధికారులను ఆదేశించారు. ఏకరూప దుస్తుల కుట్టు పనిని మహిళా సంఘాలకు అప్పగించే ఉద్దేశం మహిళ సాధికారత అన్నారు. మహిళా సాధికారతతోనే సమానత్వం సాధ్యమైతుందన్నారు. జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు పాఠశాల ప్రారంభించే లోపు అనగా జూన్ 12వ తేదీలోపు అందించాలని, ఏకరూప దుస్తుల కుట్టు పనిలో నాణ్యత ప్రమాణాల పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మెదక్ ఎంపీగా రఘునందన్ రావు గెలుపు హర్షం

- రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం.

నవతెలంగాణ-రాయపోల్

మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భారతీయ జనత పార్టీ అభ్యర్థిగా మాధవనేని రఘునందన్ రావు గెలుపొందడం హర్శించదగ్గ విషయమని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ డబ్బులతో ఓట్లు కొనాలని చూశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 అబద్దపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ, మళ్లీ అలాంటి అబద్దపు హామీలను పార్లమెంట్ ఎన్నికలలో కూడా హామీలిచ్చినప్పటికీ మెదక్ నియోజకవర్గ ప్రజలు అధికార కాంగ్రెస్ పార్టీ, మెదక్ జిల్లా బీఆర్ఎస్ అడ్డా అని చెప్పుకున్న బీఆర్ఎస్ పార్టీని తిరస్కరించి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించడం అభినందనీయమన్నారు. ఈ దేశానికి ఏ పార్టీ అయితే రక్షణగా ఉంటుందో అని నమ్మి బీజేపీ పార్టీకి ప్రజలు పట్టంకట్టడం జరిగిందన్నారు. మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం, నరేంద్ర మోడీ నాయకత్వంలో రఘునందన్ రావు మెదక్ నియోజకవర్గంగాన్ని అభివృద్ధి చేస్తాడని ప్రజలు నమ్మరు కాబట్టె రఘునందన్ రావు గెలుపొందడం జరిగిందన్నారు. బిజెపికి ఓటు వేసి రఘునందన్ రావు గెలుపుకు కృషి చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు నీల చంద్రం పేర్కొన్నారు.



ఉమ్మడి మండలాల్లో బడిబాట

- బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట్, వెల్దుర్తి మండలాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీ సెక్రెటరీ అంగన్వాడీ టీచర్లతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలోని బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు ఉన్నతమైన చదువులు చదువుకొని ప్రభుత్వం నిర్ణయించిన పరీక్షలో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫామ్ మధ్యాహ్న భోజనం విశాలమైన ఆటస్థలం, నైపుణ్యత కలిగిన ఫిజికల్ డైరెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలో ఇవన్నీ కలిగి ఉంటాయన్నారు. గతంలో జరిగిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరిసరాల పరిపక్వత ఆలోచన సృజనాత్మకత ఆటపాటల్లో నైపుణ్యత అన్నిటికంటే స్వతహాగా నిర్ణయాలు తీసుకునే మేధా సంపత్తి కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అందించిన పోలీసులు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి గురువారం అందజేశారు. జగదేవపూర్ సబ్ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం. మర్కుక్ గ్రామానికి చెందిన తలారి సురేష్ కొద్ది రోజుల క్రితం తన సెల్ ఫోనును జగదేవపూర్‌లో పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు జగదేవపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది జి.రమేష్ సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ యాప్‌లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోను స్వాధీన పరచుకున్న తర్వాత బాధితున్ని జగదేవపూర్ పోలీస్ స్టేషన్‌కి పిలిపించి సెల్‌ఫోన్‌ను హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే ఫోన్, ఇతర వివరాలు సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.



రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం మార్పును ఆహ్వానిస్తూ

- ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన
- తెలంగాణ రాష్ట్ర చిహ్నం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం చిహ్నం మార్పును స్వాగతిస్తూ ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు కోరారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం మండల కార్యాలయంలో డిప్యూటీ తహీశీల్దార్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం మార్పును ఆహ్వానిస్తూ గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది ప్రజల వారసత్వ ప్రేరణను కొనసాగించడానికి ధర్మ సమాజ్ పార్టీ రూపొందించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దీపక్ రాజ్, మండల ఉపాధ్యక్షులు రవి, మండల నాయకులు శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

4

సిద్దిపేట

శుక్రవారం | 07 జూన్ 2024 | www.navatelangana.com

బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలి



నవతెలంగాణ-నంగునూరు

బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలని నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అన్నారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం బడిబాటలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం ,రెండు జతల దుస్తులను అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమతమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని కోరారు.అదే విధంగా నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలలో ర్యాలీ లు చేపట్టారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన విద్య

- కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రైవేటు కళాశాలల మోజులో పడి ఆర్థికంగా తల్లిదండ్రులు ఇబ్బందులకు గురి కావద్దని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ సూచించారు.సిద్దిపేట జిల్లా అక్బర్ పేట- భూపల్లి మండలం రుద్రారం గ్రామంలో కళాశాల లెక్చరర్లు ఇంటింటికి తిరుగుతూ పదో తరగతి పూర్తయిన విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన విద్యార్థులకు అందుతుందని తెలిపారు. ప్రైవేటు కళాశాలలకు విద్యార్థులను పంపించడం ద్వారా ఆర్థిక ఇబ్బందులతో పాటు దూర ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను చేర్పించి విద్యార్థుల సంక్షేమానికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.

మల్లన్న సాగర్ భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ తీసుకోవాలి

- సీ ఐ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్



నవతెలంగాణ-గజ్వేల్

మల్లన్న సాగర్ భూనిర్వాసిత గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చొరవ తీసుకొని పరిష్కరించాలని సీ ఐ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. గజ్వేల్ లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రారంభ దశలో భూసేకరణ నుంచి మొదలుకొని గ్రామాలు విడిచి వచ్చేవరకు ముంపు బాధిత గ్రామాల ప్రజలు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంతో పోరాడుతూనే వారి సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపాలని అధికార పార్టీలో ఉన్న బీఆర్ఎస్ కు మెజారిటీ ప్రజలు మద్దతు తెలుపుతూ వచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అధికారంలోకి టిఆర్ఎస్ పార్టీ వస్తుందని నమ్మి అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కు ప్రజలు పట్టం కట్టినట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ముంపు బాధిత గ్రామాల ప్రజలు వారికి న్యాయం జరగాలని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ప్రజలు అండగా పార్లమెంటు ఎన్నికల్లో అండగా నిలిచినట్లు ఆయన స్పష్టం చేశారు.. భూనిర్వాసితుల పోరాటాలకు ఇప్పటి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న ఎ.రేవంత్ రెడ్డి స్వయంగా ఏటిగడ్డ కిష్టాపూర్ లో దీక్షలో పాల్గొని భూ నిర్వాసితుల పోరాటాలకు మద్దతు తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో జరిగిన ప్రచార సభలలో సైతం ముంపు గ్రామాల ప్రజల కోసం మాట్లాడుతూ మద్దతు తెలిపారు. దానితో వారిపై నమ్మకంతో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వామపక్షాలు,ప్రజా సంఘాలు ముంపు బాధిత గ్రామాల ప్రజలను కోరుతూ ప్రచారం నిర్వహించినారు. దానితో మెజార్టీ ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం ద్వారా న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసిత ప్రజల సమస్యలు చాలా ఉన్నాయని ఇప్పటికే ముంపు బాధిత గ్రామాలలోని చాలా కుటుంబాలకు ప్యాకేజీలు, పరిహారాలు రాలేదన్నారు. కాలనీలలో కనీస సౌకర్యాలు పూర్తికాలేదని గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్రామాలలో బడికి బడి, గుడికి గుడి వివిధ కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ లు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయినట్లు ఆయన అన్నారు. రావాల్సిన ప్యాకేజీలు పరిహారాలు ఎప్పుడొస్తాయా అని ఎదురుచూస్తూ యువకులు, వద్ధులు, ప్రజలు మనోవేదనకు గురవుతున్నారని ఆయన చెప్పారు.ఇప్పటికే కొంతమంది మనోవేదనకు గురై చనిపోయారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలకు రావలసిన ప్యాకేజీలు పరిహారాలు వెంటనే చెల్లించాలని పునరావాస కాలనిలలో కనీస మౌలిక సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలని ఆయన కోరారు. ముంపు గ్రామాలను ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వచ్చి కలసి పర్యవేక్షించాలని వారు ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముంపు గ్రామాలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని గ్రామపంచాయతీలు గానే కొనసాగించాలని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, మహిళలకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి బ్యాంకు లోన్స్ ఇవ్వాలని, యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు అందించాలన్నారు. నిరుద్యోగుల కోసం ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.లేని పక్షంలో నిర్వాసితుల పక్షాన పోరాటాలు చేసి సాధించుకుంటామని అన్నారు.

టాస్క్ ఫోర్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని గౌరారం గ్రామ శివారులో ఉన్న సీడ్స్ కంపెనీ లో టాస్క్ ఫోర్స్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కంపెనీ లోని గోదామును సందర్శించి రికార్డులు, విత్తన నిల్వ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారి జానకిరాంరెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి శేష శయన మాట్లాడుతూ.. సీడ్స్ కంపెనీకి సంబంధించిన రికార్డులు అన్ని సరిగ్గా రాయాలని, విత్తన నిల్వలు సంబంధించిన రిజిస్టర్ ను నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్లు సరిగ్గా నిర్వహించకపోతే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ తనిఖీలో టాస్క్ఫోర్స్ పోలీసులు, వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

- డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య, డిపిఎం రాజయ్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందని డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య, డిపిఎం రాజయ్య తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం లోని మీరు దొడ్డి మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను రెండు రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు చేరే విధంగా చూడాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏకరూప దుస్తుల పంపిణీలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిసిలు బాలరాజు, వైకుంఠం , మనేమ్మ, వివో ఏలు మానస, మహేష్, జమున పలువురు పాల్గొన్నారు.

బడిడు పిల్లలను బడిలో చేర్పించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేందర్ రెడ్డి, మహేష్ అన్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో అధికారులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి నుండి ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలోకి వెళ్లేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఐదు సంవత్సరాలు పూర్తయిన ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యార్థులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,అంగన్వాడి టీచర్లు అనురాధ వివో లీడర్లు నరసవ్వ పోశవ్వ , ముత్యాలు తదితరులు పాల్గొన్నారు పలువురు పాల్గొన్నారు.

రఘునందన్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన ధర్మారం గ్రామస్తులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

మెదక్ ఎంపీగా విజయం సాధించిన రఘునందన్ రావును బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఎంపీ ని కలిసి అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించడం హర్షనీయమన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించినా ప్రజలు మాత్రం ధర్మం వైపు నిలబడడం జరిగిందన్నారు. బిజెపి పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవి, బాల్ రెడ్డి, యాదగిరి , స్వామి పలువురు పాల్గొన్నారు.

రఘునందన్ రావును కలిసిన సిద్దిపేట నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎంపీ రఘునందన్ రావు ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు బిజెపి నాయకులు తమ్మిశెట్టి వీరేశం, కొత్తకొండ రాజు లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీగా గెలిచే సందర్భంగా ఆయనను హైదరాబాదులో కలిసి అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు స్కూల్ యూనిఫాంల పంపిణీ

- మర్కుక్ ఐకెపి ఎంపీఎం బ్రహ్మచారి



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాఠశాలలో చదివే పిల్లలకు స్కూల్ యూనిఫాంలను అతి త్వరలోనే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అందజేయనున్నట్లు మర్కుక్ ఐకెపి ఎంపీఎం బ్రహ్మచారి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఇప్పగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 37 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు రెండు, మూడు రోజులలో స్కూల్ యూనిఫాంలను అందజేస్తామన్నారు.గత రెండు, మూడు రోజులుగా డిఆర్డీవో జయదేవ్, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి, డీపీఎం వాసుదేవ్ లు మండలంలోని పాఠశాలలను పరిశీలించి, మహిళ కుట్టు శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించి స్కూల్ యూనిఫాంలను త్వరగా అందజేయాలని అదేశాలు జారిచేశారన్నారు. ఇప్పటి వరకు 90శాతం యూనిఫాం అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలోనే వందశాతం పూర్తి చేసి విద్యార్థులకు యూనిఫాంలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ ,కష్ణమూర్తి, సిసిలు కవిత, హరిచంద్, నాగరాజు, ఎంఎన్ఓ, వివోఏస్లు, అమ్మ అదర్శ పాఠశాలల సభ్యులు, మహిళ శక్తి, కుట్టు మిషన్ కేంద్రం సభ్యులు, తదితరులున్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఎంపీ సీటు ఓడిపోవడం స్వయంకృతాపరాధం

- పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేయని కేసీఆర్ బహిరంగ సభలు
- సభ పెట్టని చోట మెజార్టీ



నవతెలంగాణ-గజ్వేల్

మెదక్ పార్లమెంటు స్థానాన్ని తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ దక్కించుకోకపోవడం స్వయంకృతాపరాధమేనని పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై గుర్రు మంటున్నారు. కనీసం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆరుగురున్న ఎమ్మెల్యేల చోట పార్లమెంట్ స్థానం దక్కకపోవడం వల్ల కెసిఆర్ నిర్లక్ష్యం వల్లనే పార్లమెంట్ స్థానం కోల్పోయినట్లు క్షేత్రస్థాయి కార్యకర్తలు నాయకులు చర్చించుకుంటున్నారు. సొంత నియోజకవర్గ గజ్వేల్ కేంద్రంగా ప్రచారం చేయకుండా నియోజకవర్గంలో ఉన్న ముఖ్య నాయకులు అసెంబ్లీ ప్రచారం మంచి ప్రచారం చేయడంతో సుమారు ఇరవై వేల మెజార్టీ వచ్చిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కెసిఆర్ బహిరంగ సభలు పెట్టిన మెదక్ ,నర్సాపూర్, సిద్దిపేట, పటాన్చెరువు అంతగా మెజార్టీ రాలేదని దుబ్బాక, గజ్వేల్ ప్రాంతంలో ఒక మాదిరిగా ఆ పార్టీకి మెజార్టీ వచ్చింది అన్నారు. సిద్దిపేటలో బి ఆర్ ఎస్ పార్టీ కి దీటుగా బిజెపి కాంగ్రెస్ పని చేయడంతో క్షేత్రస్థాయిలో కేవలం రెండువేల ఓట్ల మాత్రమే ఇక్కడ వచ్చాయంటే మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు భవిష్యత్తులో పరిస్థితి ఏమిటి అని పలువురు సీనియర్లు చర్చ ప్రారంభించారు. 19 83 నుండి 2023 అసెంబ్లీ ఎన్నికల వరకు అన్ని ఎన్నికల్లో తారాస్థాయిలో మెజార్టీ వచ్చిన సిద్దిపేటలో ఈ పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ చూసి ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. రాజకీయ పరిశీలకులు ఒక్క అడుగు ముందుకు వేసి సిద్దిపేటలో ఇతర పార్టీలు పాగా వేసే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ 2014 ఎన్నికల నుండి 2023 ఎన్నికల వరకు తన పట్టును నిలుపుతూ ముందుకు సాగుతుంది. స్థానికంగా ఉన్న నాయకుల పనితీరు దీనికి నిదర్శనమని చెప్పాలి. నియోజకవర్గంలో 9 మండలాల్లో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడడంతో మెజార్టీ వచ్చిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కనీసం కెసిఆర్ ఒక్కసారి కూడా గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం కూడా పెట్టలేకపోయారని ఒకవేళ పెట్టి ఉంటే మెజార్టీ 50 వేల పైగా వచ్చునని పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. అంతేకాకుండా కేసీఆర్ కేవలం బహిరంగ సభలను నిర్వహించి చేతులు దులుపుకున్నారనే విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేసి కేసీఆర్ మరిన్ని సూచనలు సలహాలు ఇచ్చినట్లయితే పార్లమెంట్ స్థానం గెలిచే అవకాశం ఉండేది. ఈ విషయంలో కెసిఆర్ పెద్దగా పట్టించుకో లేదని విమర్శలు ఉన్నాయి. మాజీ మంత్రి హరీష్ రావుకు ప్రచార బాధ్యతలు అప్పగించి చేతులు దులుపుకున్నారనే విమర్శలు పార్టీ నాయకులనుండి పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఆయనను ఎన్నుకున్న గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గానికి కేసీఆర్ రాకపోవడం వల్ల 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అయిన కెసిఆర్ కు 45 వేల మెజార్టీ వచ్చింది. గతంలో వచ్చిన మెజార్టీ కూడా రాకపోవడానికి కేసీఆర్ కారణమని నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు చెప్పుకొస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాల్లో కనీసం మెదక్ స్థానం గెలుస్తుందని రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూసిన కెసిఆర్ నిర్లక్ష్యం మూలంగా పార్లమెంట్ స్థానం చేతులారా చేజారిపోయిందని పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విమర్శలు చేస్తున్నారు.

యన్ సీ సీ శిబిరంలో 'మహిళా సాధికారత

- జిల్లా బీ సీ సంక్షేమ అధికారి సరోజ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ బాలుర విద్యా సముదాయంలో సంగారెడ్డి బెటాలియన్ ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న సంయుక్త శిక్షణా శిబిరం లో ఆరో రోజు శిక్షణలో భాగంగా యోగా, కవాతు, ఆయుధ శిక్షణ, ఫైరింగ్ , సీములేటర్ లతో పాటు సిద్దిపేట జిల్లా వెనుకబడిన వర్గాల సంక్షేమ అధికారి శ్రీమతి సరోజ వక్తగా మహిళా సాధికారత పైన అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేసినట్లు క్యాంప్ కమ్మడన్ట్ లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సరోజ మాట్లాడుతూ అనాదిగా స్త్రీ జాతి ఎదుర్కున్న అవమానాలను, వాటిని ఎదుర్కున్న తీరు, మహిళా విద్యకై సావిత్రి భాయి పూలే కృషి, వివిధ సంఘ సంస్కర్తల కృషిని గుర్తు చేసి నేటి మహిళా ఎదుర్కునే సమస్యలు వాటిని పరిష్కరించుకునే విధానాలను తెలియజేస్తూ మహిళా సాధికారత ప్రాధాన్యతను ప్రస్తావించారు. అసిస్టెంట్ బీ సీ సంక్షేమ అధికారి మురళీ, కళాశాల బీ సీ సంక్షేమ అధికారి దేవదాస్, ప్రీ మెట్రిక్ స్కూల్ బీ సీ అధికారి జానకి రాముకు పాల్గొన్న ఈ కార్యక్రమం ముగింపున ముఖ్య అతిథి అయిన సరోజ మేడం నకు బెటాలియన్ క్యాంప్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్ రావు,సుబేదార్ మేజర్ రామ్ హరి కెప్టెన్ డాక్టర్ భవాని ల చేతుల మీదుగా జ్ఞాపికను అందించడం జరిగింది.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాగల లక్ష్మణ్ కోరారు. ఆయన గురువారం జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవికి వినతి పత్రం అందజేశాడు. పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బ్రాహ్మండ్లపల్లి పర్సరాములు, విజయ్ కుమార్, సంతోష్ కుమార్, ఆర్. రవి, పంతం రాజు వివిధ గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

గోషాలలో రుద్రాభిషేకం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో గోశాలలో గురువారం రుద్రాభిషేకం నిర్వహించారు. గోశాల నిర్వాహకులు మరియాల శ్రీనివాస్, గజ్వేల్ పట్టణ ప్రముఖ పంతులు నంద బాల శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలువురు భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల సురేష్, లైన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కాషాయం కాలు దువ్వుతుంది

- అప్రమత్తమౌతున్న బీఆర్ఎస్ పార్టీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాషాయం కాలు దువ్వుతుంది. దీనిపై మిగతా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. ఇక అప్రమత్తం కావాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయం మరింత పెరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. 1985 నుండి 2018 ఎన్నికల వరకు నియోజకవర్గంలో ఆ పార్టీ ఒకటి రెండు మండల కేంద్రాలకే పరిమితమై ఉంది. కేవలం మూడు వేల లోపే ఓట్లు సాధించుకొని సర్దుకుంది. పెరుగుతున్న హిందూత్వ ప్రచారం, అక్షింతల పేరుతో 2023 ఎన్నికల బిజెపి పార్టీ నుండి మాజీ మంత్రి ఈటల రాజేందర్ పోటీ చేయడంతో ఆ పార్టీ కొంత మెరుగుపడిందని చెప్పాలి. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి కేసీఆర్ పై ఈటల రాజేందర్ పోటీ చేయడంతో గ్రామాల్లో బిజెపి క్యాడర్ పెరిగి కాంగ్రెస్ కన్నా ఓట్ల శాతం పెంచుకునే ప్రయత్నం చేసింది. అదే తరంలో ఆరు నెలల గడువులో వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావుకు గజ్వేల్ నియోజకవర్గంలో 57 వేల ఓట్లు రావడంతో బిజెపి పుంజుకున్నట్లు కనిపిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఎక్కడ కూడా అనుకున్న స్థాయిలో క్యాష్ ఇవ్వకుండా కాషాయం ప్రచారం నిర్వహించింది. పార్లమెంటులో వచ్చిన ఓట్ల శాతం తో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్యంగా తూప్రాన్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్, మండల పరిషత్, జెడ్పిటిసి తో జిల్లా పరిషత్ చైర్మన్, ఆయా మండల పరిషత్తులపై దష్టిపెడతాయని కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిజెపి పుంజుకుంటున్న నేపథ్యంలో ఇతర పార్టీల నాయకులు మళ్లీ చేరెందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. నియోజకవర్గంలో సరైన నాయకత్వం లేకున్నా 57 వేల ఓట్లు ఆ పార్టీకి రావడం వల్ల ఇతర పార్టీలో ఉన్న నాయకులు మదన పడుతున్నారు. మరో విషయం ఏమిటంటే భవిష్యత్తులో టిడిపి, బిజెపి నాయకులు కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆలోచనలు చర్చలు జరుగుతున్నట్లు కూడా వినికిడి.

అనుమతి లేని. కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలో అనుమతి లేని, నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అధికారులను కోరారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని, అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో సూపరిండెంట్ మూర్తికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగెం మధుతో కలసి వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేసే విధంగా చర్యలు చెపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శిరీష, నాయకులు చట్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

- రాష్ట్రమంతటా ఇస్తున్నా చేర్యాల మున్సిపాలిటీలో ఇవ్వరా?
- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-చేర్యాల

జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు రాష్ట్రమంతటా వేతనాలు ఇస్తున్నప్పటికీ చేర్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఎందుకు ఇవ్వడం లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ ప్రశ్నించారు. జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరి వారిగా వర్కర్ కు రూ.15 వేల 600, డ్రైవర్స్ కు రూ.19 వేలు, బిల్ కలెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ. 21వేల 750 లు చేర్యాల మున్సిపల్ కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు వేతనాల విషయమై గురువారం మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రమంతటా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ గత రెండు సంవత్సరాల కాలం నుండి చేర్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి వేతనాలలో కోత విధిస్తూ కేవలం రూ.12 వేలు మాత్రమే ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్మికులు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దాదాపు 12 గంటలు పని చేస్తున్నప్పటికీ కనీస వేతనాలు ఇవ్వకపోగా ప్రభుత్వం నిర్ణయించినటువంటి వేతనాలు కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే చేర్యాల మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ, వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, పాక శీను, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

- మండల విద్యాధికారి పి. శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొండపాక మండల విద్యాధికారి పి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. లక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు తో పాటు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడం కోసం ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు రావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఊతమిచ్చినవారము అవుతామని అన్నారు. గత సంవత్సరం దుద్దెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాటలో ఎక్కువమంది విద్యార్థుల నమోదును చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారని గుర్తు చేశారు .ఈ సంవత్సరం కూడా అదే స్ఫూర్తితో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులను చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఎం. లక్ష్మి, ఉపాధ్యాయులు పి. యాదగిరి, రాధాకష్ణ, టీ .యాద గిరి, జే . రజని, కిరణ్మ, భారతి,ఏసు మని, ఉమారాణి, శ్రీదేవి, జి. రజిని, అరుణ, తిరుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు మాధవి లత, ఉపాధ్యాయులు మంజుల, రుక్మిణి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సిద్దిపేట జిల్లా డిఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల దుస్తులు, రుచికరమైన భోజనం, అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, కస్తూర్బా గాంధీ ఎస్ఓ స్వప్న, ఉపాధ్యాయులు సిఆర్పిలు, పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, క్రీడలతో యువతలో ఎంతో మార్పు వస్తుందని హుస్నాబాద్ క్రీడల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కేడం లింగమూర్తి అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామంలో నిర్వహించిన కబడ్డీ సమ్మర్ కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమ్మర్ కోచింగ్ క్యాంపును పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కబడ్డీ క్రీడ నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బంకచందు, వెన్నరాజు, పోలు సంపత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

తొగుట దేవాలయం నూతన కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-తొగుట

దేవాలయం నూతన కమిటీ ఏర్పాటు చేయడానికి కృషి చేసిన గ్రామస్తులకు నూతన అధ్యక్షుడు పుల్లగూర్ల రామచంద్ర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గణపూర్ గ్రామంలో అతి ప్రాచీనమైన దేవాలయం ఉంది. ఈ దేవాలయానికి గతంలోనే కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గ్రామ పెద్దలు అందరు సమావేశమై కమీటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పుల్లగూర్ల రామచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులుగా పుల్లగూర్ల రాజిరెడ్డి, ప్రధాన కార్య దర్శిగా బొదనం కనకయ్య, కార్యదర్శిగా మరిపల్లి మల్లేశం గౌడ్, సభ్యులుగా కుంభాల రామ స్వామి, కొమ్ము శరత్ బాబు, అక్కం స్వామి, గంగసాని రాజిరెడ్డి, పుల్లగూర్ల రాజిరెడ్డి, మరుపల్లి పరశురాములు గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

8న జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

- అదనపు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ప్రియాంక



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ కోర్ట్ ఆవరణలో జూన్ 08న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని అదనపు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, మండల సేవాధికార సంస్థ ఛైర్మన్ బి.ప్రియాంక పేర్కొన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పిలుపుమేరకు జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ కేసుల పరిష్కారం ద్వారా సత్వర సమన్యాయం కొరకు లోక్ అదాలత్ చక్కని వేదికని వారు అభివర్ణించారు. కావున కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోనేందుకు పోలీస్ విభాగం సంబంధిత అధికారులు కృషి చేసి ఎక్కువ మందికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహా చారి, యామిని కోర్ట్, సిబంది తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన అండురి రాజు (30) భార్యతో గొడవ పడి పురుగుల మందు సేవించడంతో వెంటనే అతన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై మహేశ్వర్ రెడ్డి తెలిపారు. అండూరి రాజు తన భార్య గ్రూప్ డబ్బుల విషయంలో గొడవ పడగా రాజు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి పురుగుల మందు సేవించి, చనిపోతున్నానని ఇంటికి వచ్చి చెప్పాడు. వెంటనే కుటుంబ సభ్యులు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 5:15 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేసినట్లు సూచించారు భార్య అండూరి స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జనసేన పార్టీ నాయకులు సంబరాలు



నవ తెలంగాణ-సిద్దిపేట

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు, పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించడంతో సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం ఆ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు ముర్కార్ సాయి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో ఏపీ లో పార్టీ మరింత పటిష్టం అవుతుందన్నారు. జనసేన అధినేత అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం కోసం రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, బాబు, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోరును ధ్వంసం చేయడంతో... గుండెపోటుతో రైతు మృతి



నవ తెలంగాణ-మద్దూరు

బోరును ధ్వంసం చేయడంతో గుండె ఆగి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మర్మముల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల పెద్ద కిష్టయ్యకి సంబంధించిన వ్యవసాయ భూమిలో సుందరగిరి రాములకు, చెందిన బోరు ఉండడంతో వారి మధ్య బోరు సమస్య ఉండడంతో అనేకసార్లు గ్రామంలో పంచాయతీ జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. సుందరగిరి రాములు, పెద్ద కిష్టయ్య, భూమిలో ఉన్న బోరు కప్లింగ్ లు ఊడదీయడంతో బోరు దగ్గరికి వచ్చిన కిష్టయ్య ఒక్కసారిగా అది చూసి గుండె ఆగిపోయి కిందపడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కిష్టయ్య మృతికి రాములే, కారణమని మృతదేహాన్ని కుటుంబ సభ్యులు బంధువులు సుందరగిరి రాములు, ఇంటి ముందు ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న మద్దూరు ఎస్సై షేక్ యూనిస్ అహ్మద్ అలీ, సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి ఇరువురికి నచ్చజెప్పి మృతదేహాన్ని చేర్యాల పోస్టుమార్టం కు తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్య ఒక కూతురు ఉన్నారు.

మిషన్ భగీరథ నల్ల కలెక్షన్‌పై సర్వే నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

జిల్లాలో మిషన్ భగీరథ నల్ల కలెక్షన్‌పై సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ పైన నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జిల్లా తరపున హైదరాబాద్ లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ చే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గురించి క్లుప్తంగా తెలిపారు. ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని అయా గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, ఇతరులను దాదాపు 1200 మందికి రెండు విడతలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 2.17 లక్షల నల్ల కనెక్షన్లు ఉన్నాయన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ కనెక్షన్ ఎన్ని? ఇతర నళ్ళ కనెక్షన్లు ఎన్ని? నీరు వస్తున్న, నీరు రాని కనెక్షన్ల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రతి ఆపరేటర్ ఇంటింటికీ తిరిగి నల్లా కనెక్షన్ చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలను ఈ మొబైల్ అప్లికేషన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సర్వే అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, మెజర్ పంచాయతీలలో ఎంపిడిఓ, ఎంపిఓ పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ దేవకి దేవి, మిషన్ భగీరథ ఎస్ఇ శ్రీనివాస్ చారి, ఈఈ గిరిధర్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు



హాస్టల్ భవనాన్ని ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్‌కు కేటాయించాలి

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా చేర్యాలలో ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్ భవనాన్ని జనగామ జిల్లా నర్మేట గురుకుల కళాశాలకు కేటాయించకుండా, చేర్యాల ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్‌కి మంజూరీ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ అధికారులను కోరారు. గురువారం ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిణి కవితకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్సీ అభివృద్ధి నిధులతో చేర్యాలలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని ప్రభుత్వం నిర్మించి ఇచ్చిందని, దాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిట్టపల్లి గురుకుల డిగ్రీ బాలికలకు కేటాయించడం వల్ల ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ భవనం అందుబాటులో లేకుండా పోయిందన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు ఉన్న ప్రభుత్వమైనా ఎస్సీ విద్యార్థులకు నిర్మించి ఇచ్చిన భవనాన్ని ఎస్సీ విద్యార్థులకు కేటాయించాలని, గురుకుల కళాశాల జనగామ జిల్లా నర్మేటకు చెందిన వారికి కేటాయించవద్దని కోరారు. గతంలో కూడా ఇలాగే చాలాసార్లు అధికారులకు విన్నవించామని, ఈసారి ఎస్సీ విద్యార్థులకు కాకుండా గురుకుల కళాశాల విద్యార్థుల కేటాయిస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగెం మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న, నాయకులు చట్ల సమ్మన్న ,జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఆకుల శిరీష, తుమ్మలపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.



లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్‌ల పట్టివేత

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పట్టణంలో రెండు వేరు వేరు ప్రదేశాలలో లక్షల విలువచేసే ప్రభుత్వం నిషేధించిన గుట్కా, టొబాకో ప్యాకెట్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణం సుభాష్ రోడ్‌లో గుండ శ్రీనివాస్ రెడ్డికి చెందిన హెూల్ సేల్ కిరాణా షాపులో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారంపై వారు వన్ టౌన్ పోలీసులతో కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించి రూ. 2,73,700 విలువ గల గుట్కా ప్యాకెట్ లను పట్టుకోవడంతో పాటు, సంజీవయ్య నగర్‌లోని చీకోటి శ్రీనివాస్ హెూల్ సేల్ షాప్ లో టూటౌన్ పోలీసులతో కలసి తనిఖీలు నిర్వహించి రూ.1,41,750ల విలువగల గుట్కా ప్యాకెట్‌లను పట్టుకున్నట్లు తెలిపారు.



రోడ్డుకు కోత.. ప్రయాణికులకు ఇబ్బందులు

నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ చౌరస్తా నుంచి చెల్లాపూర్, మండల పరిధిలోని రాజక్కపేట మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారి పలుచోట్ల కోతకు గురవడంతో ప్రమాదకరంగా మారింది. ఇటీవలే కురిసిన వర్షాలతో రోడ్డు కోతకు గురైంది. రోడ్డుకు సమీపంలోనే కల్వర్టులు ఉండటంతో మట్టి కొట్టుకుపోయింది. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం పనులవల్లే ఇలా రోడ్డు నిర్మాణం చేపట్టారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఇదే రహదారి మీదుగా పురపాలిక పరిధిలోని చెల్లాపూర్, మల్లాయిపల్లి ఒకటో వార్డు పరిధిలోని పుణ్యక్షేత్రమైన రేకులకుంట శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంతో పాటుగా పలు ప్రాంతాలకు వాహనాలపై రోజూ వందలాది మంది ప్రయాణాలు సాగిస్తారు. రద్దీగా ఉండే ప్రధాన రోడ్డు పక్కన పలుచోట్ల కోతకు గురైంది. టెండర్ దక్కించుకున్న గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోకపోవటం గమనార్హం. గతంలో ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగి పలువురు గాయపడ్డారు. ప్రమాదకరంగా కోతలకు గురైన రోడ్డును బాగు చేయాలని, నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



మృతుడి కుటుంబానికి భరోసానిచ్చిన సుల్తాన

నవతెలంగాణ-రాయపోల్

ఉపాధి హామీ కూలి పిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం ఎంతో విషాదకరమని, ఇద్దరు ఆడపిల్లలు తల్లి లేని అభాగ్యులయ్యారని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుల్తాన మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన పసుల అనిత బుధవారం ఉదయం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లి, పని చేస్తూ గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. తోటి కూలీలు ఆసుపత్రికి చేర్చేలోపే ఆమె మృతి చెందడం బాధాకరమన్నారు. తల్లి మృతి చెందడంతో ఇద్దరు ఆడపిల్లలు తల్లిలేని అభాగ్యులయ్యారన్నారు. అనితకు భర్త స్వామి కూతుర్లు దీపిక, దీక్షిత వృద్ధులు అత్త, మామలు ఉన్నారని తెలిపారు. వీరి పోషణ తలకు మించిన భారంగా మారడంతో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఇద్దరి ఆడపిల్లలు చదువుల కోసం సహకారం అందిస్తామని, ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. ఎవరైనా మానవతావాదులు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం ప్రకారం మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వేమ జనార్ధన్, పసి నర్సింలు, ఇమ్రాన్, వేమ శ్రీనివాస్, రామచంద్రం, స్వామి, యాదయ్య, గోపి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర చిహ్నం మార్పును స్వాగతిస్తున్నాం

- ధర్మ సమాజ్ పార్టీ మండల కోఆర్డినేటర్ నందు

నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర చిహ్నం మార్పు చేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని ధర్మ సమాజ్ పార్టీ స్వాగతిస్తుందని మండల కోఆర్డినేటర్ గూని నందు అన్నారు. అలాగే ధర్మ సమాజ్ పార్టీ సూచించిన చిహ్నాంను రాష్ట్ర చిహ్నంగా ఆమోదించాలని ప్రభుత్వానికి సూచించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మసమాజ్ పార్టీ పక్షాన నూతన చిహ్నాన్ని తయారుచేసి అది ఆమోదించాలని కోరడం జరిగిందన్నారు. ఈ చిహ్నంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రం, అలాగే తెలంగాణ ప్రజలు ఎంతో గర్వించదగిన మహనీయులు అగ్రవర్ణ, భూస్వామ్య వ్యవస్థపై పోరాటం చేసిన వీరులు అణగారిన, బడుగు బలహీన వర్గాల, బహుజన రాజ్యం, హక్కుల కోసం యుద్ధం చేసిన పండగ సాయన్న, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, సమ్మక్క, సారక్క చిత్రాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇది సమ సమాజ నిర్మాణం ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యత కోసం రూపొందించిన రాష్ట్ర చిహ్నమన్నారు. ఈ చిత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దారులకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు అర్జున్, హేమాజీ, ప్రశాంత్ పాల్గొన్నారు.



గుండమ్మ చెరువు కబ్జా వార్తకు అధికారుల స్పందన

- సర్వే నిర్వహించిన అధికారులు

నవతెలంగాణ-జహీరాబాద్/కోహీర్

జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీరు మండలం కవేలి చింతల్‌ఘట్ గ్రామాల పరిధిలో ఉన్న గుండమ్మ చెరువు కబ్జా విషయమై 'నవ తెలంగాణ'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. గురువారం రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించారు. అధికారుల సమన్వయ లోపం కారణంగా అనుకున్న సమయంలో రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు సంఘటన స్థలానికి రాకపోవడంతో ఇరిగేషన్ అధికారులు తమ హద్దులను సర్వే ద్వారా ఏర్పాటు చేసుకున్నారు. వారు వెళ్లిన అనంతరం రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని కబ్జా చేసిన వారికి తొలగించాలని ఆదేశించారు. కోహిర్ తహశీల్దార్ ఆదేశాలను కబ్జా చేసిన వారు పాటించకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు తమ గ్రామంలోని చెరువును ఎవరి అనుమతితో కబ్జా చేశారంటూ నిలదీశారు. దీంతో తహశీల్దార్ మాట్లాడుతూ త్వరలో మరో మారు ఇరుశాఖల అధికారులతో కలసి జాయింట్ సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.



బడిబాటకు దూరమైన హెడ్మాస్టర్

నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ ఈ ఆదేశాలను అక్కన్నపేట మండలం నందారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల బేఖాతారు చేశారు. ఇప్పటికే నందారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు పిల్లల్ని పంపించాలంటేనే తల్లిదండ్రులు మొహం విరుస్తున్నారు. కనీసం స్ట్రెంత్ లేకుండా పాఠశాల నడుస్తున్నది. ఇదే తరుణంలో గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు బడిబాట కార్యక్రమం కోసం పాఠశాలకు రాకుండా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయమై ఉపాధ్యాయురాలిని చరవాణి ద్వారా ప్రశ్నించగా బడిబాట చేయడానికి ఇంకా టైం ఉందని, తమ పై అధికారులకు నేను చెప్పుకున్నానని, మీ విలేకరులకు అవసరం లేదని సమాధానం ఇచ్చారు. ఈ విషయమై ఎంఈఓ ఉదయభాస్కర్ రెడ్డిని సంప్రదించగా మండలంలో ప్రతి పాఠశాలలో బడిబాట నిర్వహించాలనే ఆదేశాలు ఉన్నాయన్నారు. నందారం పాఠశాలలో బడిబాట నిర్వహించని ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకుంటామన్నారు.



మల్లన్న భూములను ఆక్రమిస్తున్న మహాదేవుని శ్రీనివాస్

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి అక్రమాలు
- కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతోనే తతంగం
- భూములు ఆక్రమిస్తున్నా ఆలయ ఈవో మౌనం
- దేవస్థానానికి భూమి దక్కేవరకు సిపిఎం పోరాటం
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ భూములను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆక్రమిస్తున్నాడని సీపీఐ(ఎం) పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. గురువారం పార్టీ కార్యకర్తలతో కలిసి మల్లన్న ఆలయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్యతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని అడ్డుపెట్టుకొని మల్లన్న ఆలయ భూములను ఆక్రమిస్తున్న మహదేవుని శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 7 సంవత్సరాల క్రితమే మల్లన్న భూములను సర్వే చేసి ప్రహరీ గోడలు నిర్మించారని తెలిపారు. ఆలయ ఆధీనంలో ఉన్న వందల కోట్ల విలువైన భూములను ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి పొందిన మహాదేవుని శ్రీనివాస్ చిరు వ్యాపారులకు కిరాయిలకు ఇచ్చి ఆర్థికంగా లబ్ధి పొందుతున్నాడని తెలిపారు. ఈ తతంగమంతా జనగామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి తెలిసే జరుగుతుందన్నారు. భూ అక్రమాలకు పాల్పడుతున్న విషయాన్ని సొంత పార్టీ కార్యకర్తలే ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోలేదని స్పష్టం చేశారు. ఇంత జరుగుతున్న ఆలయ ఈవో బాలాజీ నోరు మెదపడం లేదని ఆలయ భూముల్లో ఆయన వాటా ఎంత అని ప్రశ్నించారు. మొన్నటి వరకు ఆలయ చైర్మన్ గా ఉన్న లక్ష్మారెడ్డి భూములు ఆక్రమణకు గురవుతున్న ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈ భూములపై ఈవోకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్యలు లేవని చెప్పారు. ఈ భూములు కోర్టు పరిధిలో ఉన్నాయని దేవాదాయశాఖ తరపున ఈవో కోర్టుకు హాజరు కాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా శ్రీనివాస్ కు సహకరిస్తున్నాడని ఆరోపించారు. ఆలయ భూములను కాపాడాల్సిన ప్రతాపరెడ్డి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వ్యక్తికి సహకరించడం సిగ్గుచేటు అన్నారు. ఈ భూముల్లో వాటాలు మాట్లాడుకుని ఈ వ్యవహారానికి తెర లేపారని మండిపడ్డారు.వెంటనే భూఆక్రమణలకు పాల్పడుతున్న శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ నిరంతర పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి కుడికాల బాలమోహన్, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, అత్తిని శారద, బద్దిపడగ కష్టారెడ్డి, మండల నాయకులు తాడూరి మల్లేశం, బక్కేల్లి బాలకిషన్, అరుట్ల రవి, నీలా బిక్షపతి, కర్రోల్ల ఎల్లయ్య, అరుట్ల దయానంద్, రాళ్ల బండి నాగరాజు, కానుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల మూలంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడు తూ సిద్దిపేట మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో, సిద్దిపేట రూరల్ మండలంలోని అన్ని గ్రామాల లో, నారాయణరావుపేట మండలం లోని లక్ష్మీదేవి పల్లి, కోదండరావుపల్లి, బంజేరుపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాల లో, సిద్దిపేట అర్బన్ మండల పరిధి లోని పొన్నాల, కిష్ట సాగర్, ఎన్సాన్ పల్లి, మెడికల్ కాలేజ్, డిఎక్స్ఎన్ కంపెనీ, మిట్టపల్లి, ఎల్లుపల్లి గ్రామాల లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ కోతలు ఉంటాయని, ప్రజలు, విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరుమండలంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు మద్దూరు ఏఈ సుధీర్ బాబు గురు వారం విలేకరులకు తెలిపారు. ముస్త్యాల సబ్ స్టేషన్‌లో అదనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున విద్యుత్ అంతరాయం ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలోని 132/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ గజ్వేల్ డిఈ (ఆపరేషన్) భాను ప్రకాష్ తెలిపారు. గజ్వేల్, వర్గల్, ములుగు, మర్కుక్, రాయపోల్ మండలాల్లో చాలా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.